## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ఏటూరునాగారం, జూన్ 22, (సాక్ష్యం) : మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ అటవీ సమీపంలో ఓ మహిళను ఆటో ఢీకొన్న ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం జరిగిన ఈ రోడ్డు ప్రమాదం వివరాలు ఇలా ఉన్నాయి.



కన్నాయిగూడెం మండలం భూపతిపూర్ కు చెందిన సిద్ధబోయిన కృష్ణవేణి (28) మానసిక స్థితి సరిగా లేక గుర్తుతెలియని ద్విచక్ర వాహనంపై ఏటూరునాగారం క్రాస్ రోడ్డు వద్ద దిగింది. అక్కడినుండి కాలినడకన చిన్న బోయినపల్లి వైపు వెళ్తుండగా అదే సమయంలో ఏడూళ్ళ బయ్యారం నుండి ములుగు వైపుగా వెళుతున్న ఆటో ఆ మహిళను వెనుక నుండి వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ మహిళకు బలమైన గాయాలు తగిలి రోడ్డు పక్కన పడిపోయింది. భయానికి గురైన ఆటో డ్రైవరు ఆపకుండా వెళ్లిపోయాడు. రోడ్డు పక్కన గాయాలతో పడి ఉన్న మహిళను చూసి ఏటూరునాగారం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మహిళను ఏటూరు నాగారం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ప్రస్తుతం ఆ మహిళ ములుగు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితి నుండి బయటపడింది. అనంతరం జరిగిన ప్రమాదం పై విచారణ చేపట్టిన పోలీసులు ఆటోను స్వాధీనం చేసుకుని నిట్ట శంకర్ అనే ఆటో డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు

### – 117 వినతులు స్వీకరించిన అధికారులు

మహబూబ్‌నగర్, జూన్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులు, వినతిపత్రాలను సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ



సందర్భంగా అర్జిదారులు వినిపించిన సమస్యలను శ్రద్ధగా ఆలకించి, ప్రతి సమస్యను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజావాణిలో మున్సిపల్, జిల్లా పౌరసరఫరాల, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, విద్య, వైద్య ఆరోగ్య, రెవెన్యూ, వెనుకబడిన తరగతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, గిరిజన అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 117 వినతులను అధికారులు స్వీకరించారు. అధికారులు ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో ప్రజావాణి కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, డీఆర్వో ఎ. నిర్మల, జెడ్పీసీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి గడ్డం వెంకట్ రెడ్డి



మాడుగులపల్లి జూన్ 22 సాక్ష్యం: భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా గడ్డం వెంకట్ రెడ్డి రెండోసారి సోమవారం ఎన్నికయ్యారు.పార్టీ బలోపేతంతో పాటు రైతు సమస్యల పరిష్కారంలో ఆయన చురుకైన పాత్రను గుర్తించిన పార్టీ అధిష్ఠానం మరోసారి ఆయనకు జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా గడ్డం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను ప్రతి రైతుకు చేరవేయడంతో పాటు, జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

గడ్డం వెంకటరెడ్డి పునర్నియామకంపై పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఆయన నాయకత్వంలో జిల్లాలో బీజేపీ కిసాన్ మోర్చా మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం: వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్

సాక్ష్యం , విశాఖపట్నం. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా దోహదపడతాయని, యువత క్రీడలను తమ జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని




వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ అన్నారు. విశాఖ జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన విశాఖ జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్–2026 పోటీలు ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడల అభివృద్ధికి వీఎంఆర్డీఏ ప్రత్యేక నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉందని వెల్లడించారు.

# రూ.12.53 కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాలకు శంకుస్థాపన

### “మత్తు వదలండి... మైదానాలు చేరండి” : మంత్రి వాకిటి శ్రీహరి

మహబూబ్‌నగర్, జూన్ 22 (సాక్ష్యం బ్యూరో ) : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడల




వైపు అడుగులు వేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం మైదానంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రూ.12.53 కోట్ల వ్యయంతో చేపట్టనున్న క్రీడా మౌలిక సదుపాయాల నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. రూ.10.70 కోట్లతో 400 మీటర్ల ఎనిమిది లైన్ల అంతర్జాతీయ ప్రమాణాల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్, రూ.1 కోట్లతో నాలుగు ఓపెన్ జిమ్‌లు, రూ.51 లక్షలతో ఇండోర్ జిమ్, మహిళల అథ్లెటిక్స్ హాస్టల్ మిగిలిన పనులకు రూ.32 లక్షలు వెచ్చిస్తున్నట్లు వివరించారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా జీవితాన్ని మలిచే శక్తివంతమైన సాధనమని పేర్కొన్న మంత్రి, ప్రతి యువకుడు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఇప్పటికే సుమారు రూ.80 కోట్ల నిధులు కేటాయించామని, అవసరమైతే క్రీడా రంగ అభివృద్ధికి రూ.100 కోట్ల వరకు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి తొలి సంతకంతో మహబూబ్‌నగర్‌కు మంజూరైన ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో వాలీబాల్, కబడ్డీ అకాడమీలతో పాటు క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఒలింపిక్స్‌లో దేశానికి పతకాలు అందించే స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఢిల్లీ అధికార ప్రతినిధి, రాష్ట్ర క్రీడా సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రంలో క్రీడారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందన్నారు. గతంలో రూ.50 కోట్లకే పరిమితమైన క్రీడా బడ్జెట్‌ను ప్రస్తుతం రూ.640 కోట్లకు పెంచినట్లు తెలిపారు. మహబూబ్‌నగర్‌కు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు వెల్లడించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడా శాఖకు భారీగా నిధులు కేటాయించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్టేడియాలు, క్రీడా మైదానాలు, స్విమ్మింగ్ పూల్స్ పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సీఎం కప్



పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు.

అనంతరం ఈ నెల 17 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న “నషా ముక్త్ భారత్ సప్తాహ్” సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించి, అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకి, మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్, డీవైఎస్‌వో రాజశేఖర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కపై అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోం

### మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణి

తాడ్వాయి జూన్ 22, (సాక్ష్యం) : మంత్రి సీతక్క పై అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోమని వారికి తగిన బుద్ధి చెప్పుతామని ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణి సోమవారం ఏర్పాటు చేసిన మీడియా కమీషన్లకు కక్కుర్తి పడే నాయకులు కాంగ్రెస్ పార్టీ లో లేరన్నారు. చర్చకు వస్తా అని చెప్పి ఎక్కన్నో దాక్కొని దొంగలా మాట్లాడడం అది మీ విజ్ఞతికే వదిలేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక దృశ్శ చరాలు చేయడం మీ బిఆర్ఎస్ కే






సమావేశంలో ఆమె అన్నారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో అక్రమంగా ఇసుక రవాణా చేసింది మీరు , గతంలో రోడ్లు అధ్వానంగా ఉండడం వలన ఎన్నో యాక్సిడెంట్లు అయి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతే మీరు ప్రజల ను పట్టించుకున్న పాపాన లేదన్నారు. గ్రౌండ్ లెవెల్ వాటర్ తగ్గయంటే దానికి కారణం మీ గత బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమ్మన్నారు. గత 22 సంవత్సరాలలో ఒక్క మచ్చ కూడా లేని నిజాయితీ గల నాయకురాలు అని మీ నాన్న ను అడుగు సీతక్క నిజాయితీ ఏంటోనని అన్నారు. కేటీఆర్ నువ్వు ప్రతి సందర్భంలో వలస నాయకులతో ములుగు లో మీటింగ్ పెట్టి జిల్లా కోక నాయకున్ని తెచ్చుకోవడం మీకు అలవాటుగా మారిందన్నారు. మీ లాగా చెల్లుతున్నదాన్నారు. గుంటూరు సతీష్ రెడ్డి కి మరో ఛాన్స్ ఇస్తున్నాం మీ దగ్గర ఏం ఆధారాలు ఉన్నాయో ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్దకు చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మాట్లాడుతూ సీతక్కను విమర్శించే అర్హత బడే నాగజ్యోతి కి లేదని, గతంలో మీరు ఇచ్చిన హామీలు మీకు గుర్తు ఉన్నాయో లేదో కానీ చెప్తున్న విను డబుల్ బెడ్రూం ఇండ్లు అందరికీ కట్టించిన తర్వాతనే ఇల్లు కట్టుకుంటా అనీ అన్నది మీరు కాదా ? అక్రమంగా దోచుకున్న సొమ్ముతో డూప్లెక్ ఇళ్ళు కట్టుకోని నీ స్వరూపం బయట పెట్టుకున్నావు ప్రజలు గమనిస్తున్నారు. రానున్న కాలంలో మీకు బుద్ధి చెపుతారని హితవు పలికారు.

## ప్రభుత్వ పాఠశాలలకు తన సొంత ఖర్చులతో బస్సులను అందజేసి తన దాతృత్వం చాటుకున్న ఈఎల్వి భాస్కర్

నారాయణపురం జూన్ 22 (సాక్ష్యం ) ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఏఎల్వి ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్ తెలిపారు. గట్టుపల్, నారాయలను ఈ సందర్భంగా అభినందించారు. గుడికి, బడికి చేసిన సహాయం ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. విద్యార్థులు విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు.









ణపురం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం సోమవారం ఈఎల్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.70 లక్షల విలువైన రెండు స్కూల్ బస్సులను తన సొంత ఖర్చులతో ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్ అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఈఎల్వీ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. గట్టుప్పల్ లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల కోసం నారాయణపురం లోని మోడల్ స్కూల్లో విద్యార్థుల కోసం వారు బస్సు లేక ఇబ్బందులు పడుతున్న దానిని దృష్టిలో పెట్టుకొని ఈ ఎల్ వి ఫౌండేషన్ తరుపున 70 లక్షలతో స్కూల్ బస్సులను మా యొక్క ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయడం ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే సహాయం చేయాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన సూచించారు. పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయు

## తీర ఆంధ్రప్రదేశ్‌లో 50 అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి డియాజియో ఇండియా

సాక్ష్యం, విశాఖపట్నం. చిన్నారుల సంక్షేమం, పారిశుధ్యం మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలకు కాకినాడ జిల్లాలోని 50 అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయడానికి డియాజియో ఇండియా ముందుకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్ జిల్లా యంత్రాంగంతో కలిసి యు.కొత్తపల్లి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సమగ్ర నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత (వాష్) కార్యక్రమాన్ని వచ్చే రెండేళ్లలో అమలు చేయనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి జూన్ 19న అవగాహన ఒప్పందం కుదిరింది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, డియాజియో ఇండియా ప్రతినిధులు, టార్క్ ఫౌండేషన్ సభ్యులు కలిసి తొలి అంగన్‌వాడీ కేంద్రానికి శంకుస్థాపన చేశారు.

టార్క్ ఫౌండేషన్ సహకారంతో అమలు కానున్న ఈ కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, సురక్షిత తాగునీటి సదుపాయాలు, పిల్లల భద్రతా చర్యలు, నిల్వ గదులు, వాతావరణ మార్పులకు తట్టుకునే



మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా చిన్నారులకు పరిశుభ్రమైన, సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు వారి పోషణ, అభ్యాసం, సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల ప్రాథమిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా పిల్లలు, సంరక్షకులు మరియు అంగన్‌వాడీ సిబ్బందికి మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే సుస్థిర సామాజిక కార్యక్రమాల్లో డియాజియో ఇండియా భాగస్వామ్యం అభినందనీయమని అన్నారు. డియాజియో ఇండియా కార్పొరేట్ వ్యవహారాల సంచాలకుడు దేవాశిష్ దాస్‌గుప్తా మాట్లాడుతూ సమాజ అభ్యున్నతి తమ సంస్థ ప్రధాన లక్ష్యాలలో ఒకటని చెప్పారు. పిల్లలు, కుటుంబాల ఆరోగ్యం, విద్యా మరియు సంక్షేమ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. టార్క్ ఫౌండేషన్ వ్యవస్థాపక భాగస్వామి మనోవిరాజ్ సింగ్ మాట్లాడుతూ సమాజ బలోపేతానికి అంగన్‌వాడీ కేంద్రాలు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు. పరిశుభ్రత, భద్రత మరియు ప్రాథమిక విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఈ కార్యక్రమం తోడ్పడటంతో పాటు పిల్లలు, కుటుంబాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో అమలవుతున్న ఈ కార్యక్రమం తీర ఆంధ్రప్రదేశ్‌లోని చిన్నారుల భవిష్యత్తును మరింత మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## చిత్తూరు జిల్లాలో దారుణ ఘటన

చిత్తూరు,జూన్22( : చిత్తూరు జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ ఘటన దిగుమసపల్లె పంచాయతీ బంగారెడ్డిల్లిలో జరిగింది. దామోదరం(30) అనే వ్యక్తి.. తన భార్య నిర్మల(25), కుమారుడు రాజేష్, కుమార్తె శ్రీవిద్యకు విషమిచ్చి, అనంతరం తానూ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కొన్ని రోజులుగా సీఎంసీ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. భార్య ఆరోగ్య పరిస్థితి బాగోలేకపోవడం, ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగానే ఉండటంతో దామోదరం ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది.

## రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

**యూరియా ఎమ్మార్పీ ధరలకే అమ్మాలి**

**వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరిక**

అమరావతి,జూన్22 : రైతులను ఇబ్బంది పెడితే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, కంపెనీలపై కూడా చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఖరీఫ్–2026 ఎరువుల లభ్యత, పంపిణీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు, ఎరువుల కంపెనీ, అసోషియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. యూరియా, డీఏపీతో కాంప్లెక్స్ ఎరువుల బలవంతపు విక్రయాలు ఆపాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులనే అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అవసరమైన మేర కన్నా అధిక ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని మంత్రి చెప్పారు. యూరియా సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎరువుల బుకింగ్ యాప్ నిర్వహణ సజావుగా ఉండాలన్నారు. నానో యూరియా ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సహజ వ్యవసాయంపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోందని తెలిపారు. సాధ్యమైనంత మేర రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని, అధిక ఎరువుల వినియోగంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వెల్లడించారు. ఎమ్ఆర్పీ ధరకే యూరియాను విక్రయించాలని, ఎమ్ఆర్పీకి మించి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డీలర్లకు మంత్రి హెచ్చరిక జారీ చేశారు. యూరియా పక్కదారి పట్టకుండా ప్రత్యేక విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎరువుల బస్తాకు పూర్తి లెక్క ఉండాలన్నారు. గతంలోలా అక్రమాలు, ఇబ్బందులు సృష్టిస్తే ఉపేక్షించబోమని.. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

